15.3.1996 శుక్రవారం 12 పేజీలు సంపుటి:68 సంచిక:11 విడిప్రతి రూ. 2.00 పై. Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

నాణ్యతకు సాటి లేరు - రుచికి పోటీ వుండదు!
కమ్మటి సుగంధ ద్రవ్యాల సువాసనలతో ఘుమఘుమ లాడే
నిర్మల డీలక్స్ వక్కపొడి
సరకు ఉన్నంత వరకు పాత ధరలకే యివ్వబడును.
డీలక్స్ వక్కపొడి ఇప్పుడు 20 పైసలతో తయారవుతున్నది.

# కృష్ణాపట్నం రేవు పచ్చి మోసం!

కృష్ణపట్నం రేవు, ఇండస్ట్రియల్ సిటీ నిర్మాణాల విషయంలో ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా ప్రజానీకానికి కుచ్చుల టోపీ పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అసత్య ప్రచారాలతో, అభూత కల్పనలతో, అర చేతిలో స్వర్గం చూపించి దగా చేయడానికి దారులు వెతుకు తున్నారు. జిల్లా అధికారులు సైతం ముఖ్య మంత్రి రాజకీయ కుటిలత్వానికి తందాన పలుకు తుండడంతో ఈ రెండు పథకాల విషయంలో నెల్లూరు జనం మోస పోవలసి వస్తున్నది.

## ఇవి సమాధిరాళ్లే!

కృష్ణాపట్నం రేవుకు, ఇండస్ట్రియల్ పోర్టు సిటీకి చంద్రబాబు నాయుడు గారు మొన్న వేసిన పునాది రాళ్లు, సమాధి రాళ్ల క్రిందే లెక్క. కృష్ణ పట్నం రేవు నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ అనుమతి లేదు; పోర్టు సిటీకి అసలు ప్రతిపాదనలే లేవు. ముఖ్య మంత్రి హడావుడిగా వచ్చి శంకు స్థాపన జరపడం, సంబంధిత కంపెనీ నెల్లూరులో కార్యాలయం ప్రారంభించడం తదితర హడావుడి, నిజంగానే కృష్ణపట్నం రేవు కల నిజమౌ తున్నదా అన్న భ్రమ కల్పించింది. కానీ ఆ తర్వాత లోతుగా విచారించి చూస్తే ఇదంతా పచ్చి మోసమని అర్థమౌతున్నది.

## టెండర్లే పిలవలేదు!

ముఖ్యమంత్రి చెప్పినట్లు కృష్ణాపట్నం రేవు నిర్మాణానికి టెండర్లు పిలవడం జరగనే లేదు. శ్రీ నేదురుమల్లి జనార్దన రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ రేవు నిర్మాణ సాధ్యా సాధ్యాలు పరిశీలించ డానికి సర్వే జరపమని రైల్ ఇండియా టెక్నికల్ సర్వీసెస్ సంస్థను అభ్యర్థించింది రాష్ట్ర ప్రభుత్వం; వారు రేవు నిర్మాణానికి సిఫార్సు చేశారు. కోట్ల విజయ భాస్కర రెడ్డి హయాంలో ఈ నివేదిక రాగానే, ప్రైవేటు రంగంలో రేవు నిర్మాణానికి వీలౌతుందేమో చూడమని అదే రైట్స్ సంస్థను కోరింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రాథమిక అంచనాల కోసం ప్రైవేటు సంస్థల నుంచి బిడ్‌లు ఆహ్వానించారు. పలు సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాయి. అందులో ఈ 'నాటికో' కూడా ఒకటి. మాగుంట కుటుంబానికి చెందిన బాలాజీ గ్రూప్, ఎస్సార్ గుజరాత్ వంటి సంస్థలూ ఇందులో వున్నాయి. ఇవి కేవలం ప్రతిపాదనలే తప్ప, చట్టపరంగా నిర్వహించిన టెండర్లు కావు.

> **టెండరు పిలవకుండా, కేంద్రం అనుమతి లేకుండా రేవు నిర్మించడం సాధ్యం కాదు; ఇది కేవలం ఎన్నికల స్టంట్!**

## వేదిక పై ఒప్పందం!

ఈ ప్రతిపాదనలను పరిశీలించి, అభిప్రాయం వ్యక్తం చేయడానికి రైట్స్ సంస్థ అనంత కృష్ణన్ అనే నిపుణుడ్ని ప్రైవేట్ కన్సల్టెంట్‌గా నియమించింది. నాటికో కంపెనీ ఆ అనంత కృష్ణన్ పై పలుకుబడి ప్రయోగించి తమ కనుకూలంగా సిఫార్సు చేయించు కున్నారు. ఈ సిఫార్సు ఆధారంగా చంద్రబాబు నాటికోకు కృష్ణ పట్నం రేవు నిర్మాణం అప్ప చెప్పారు. అక్కడా తొందర పాటే. శంకుస్థాపన చేసే సమయానికి కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఒప్పందం కూడా చేసుకోలేదు. సభా వేదిక మీద ఒప్పందం పత్రం పై సంతకాలు పెట్టారు.

## ఎన్నికల ఖర్చు నాటికోదా?

ఇటువంటి కీలకమైన ప్రాజెక్టులు చేపట్టే టప్పుడు ప్రభుత్వం అనుసరించ వలసిన కనీస సాంప్రదాయాలు, పాటించ వలసిన

కొరవ 11 పేజీలో

## అరుదైన ఆధ్యాత్మిక మహోత్సవం

శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి వసంత నవరాత్రి మహోత్సవాలు ఎంతో అరుదైన అధ్యాత్మిక, దైవిక కార్యక్రమాలు, కంచి పీఠాధిపతులైన జగద్గురువులు తమ ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిపించే ఈ కార్యక్రమాలు దర్శించడం, అందులో పాల్గొనగలగడం పూర్వ జన్మ సుకృతం వల్ల లభించే పుణ్య ఫలాలేననాలి. అంతటి మహత్తర కార్యక్రమం శ్రీ రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో జరుపునట్లు జగద్గురువులు అనుగ్రహించడం నెల్లూరీయుల అదృష్టం.

శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు, జగద్గురువులు శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి శంకరాచార్య మహాస్వాముల వారు, శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకాచార్య స్వామి వారు

ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని భక్త జనులకు అమ్మవారి అనుగ్రహంతో పాటు తమ ఆశీస్సులు అందజేస్తారు.

అదే సందర్భంగా 29.3.1996 తేది మహాకుంభాభిషేక మహోత్సవం శ్రీ చక్ర (మహామేరు ప్రస్థానం) ప్రతిష్టాపన.

దైవ కార్యక్రమాలు కూడా నిర్వహింప బడుతాయి. అమ్మవారి ఆలయ యాజమాన్యం దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనమై పుష్కర కాలమైన సందర్భంగా ఈ దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము.

ఈ మహదవకాశాన్ని భక్తులు సద్వినియోగ పరచుకొని కార్యక్రమాలలో పాల్గొని జగన్మాత అనుగ్రహం, జగద్గురువుల ఆశీర్వచనం స్వీకరించ వలసినదిగా కోరుతున్నాము.

**కోడూరు వెంకట రాఘవరెడ్డి**
ఛైర్మన్, ధర్మకర్తల మండలి

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవస్థానము

దర్గామిట్ట - నెల్లూరు

## ఆహ్వానము



శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి వసంత నవరాత్ర మహోత్సవం
మహాకుంభాభిషేక హోమ పూజ
శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ వేదిక ప్రవేశోత్సవాలు

Space Donated by
M/s. M.G. Brothers Automobiles Ltd, Nellore

## కార్యక్రమాలు

20.3.96 ప్రతిరోజూ శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారి పూజలు
28.3.96 ఉదయం శ్రీ చండీ హోమము, శ్రీ విద్యా హోమము
నుండి శ్రీ ఋక్ సహిత హోమము
సాయం సామూహిక పారాయణములు
శ్రీ షట్ శతపారాయణములు
శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము
శ్రీ లలితా సహస్ర నామ పారాయణము
27.3.96 సా. శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి కుంభాభిషేక కలశ స్థాపనము
28.3.96 ఉదయం కుంభాభిషేక ప్రత్యేక హోమములు
పూర్ణాహుతి హోమము
29.3.96 ఉదయం మహామేరు ప్రస్థాన స్థాపనము
8.30గం. మహాకుంభాభిషేక మహోత్సవము
నుండి 10.30 గం. నూతన కళ్యాణ మండప ప్రవేశమహోత్సవము

## రోజువారి కార్యక్రమములకు ఉభయదాతలు

20.3.96 బుధవారం శ్రీమతి గడ్డం వెళ్ళెమ్మ గారు.
శ్రీ గడ్డం సుకుమార్ రెడ్డి,
శ్రీమతి గడ్డం సురేఖమ్మ గారు, నెల్లూరు.
21.3.96 గురువారం శ్రీ పొట్టిపాటి ఓబుల రెడ్డి గారు,
శ్రీమతి పొట్టిపాటి జ్ఞానాంబ గారు, ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్, ఇండోసోపనల్ లిమిటెడ్, నెల్లూరు.
22.3.96 శుక్రవారం శ్రీదేవిరెడ్డి రామిరెడ్డి గారు,
శ్రీమతి దేవిరెడ్డి లలితమ్మ గారు, నెల్లూరు.
23.3.96 శనివారం దేవస్థానము
24.3.96 ఆదివారం శ్రీ చెరుకూరి వెంకటసుబ్బానాయుడు,
శ్రీమతి చెరుకూరి రమాదేవి గారు, నెల్లూరు
25.3.96 సోమవారం శ్రీ బక్కా గోపాలరెడ్డి గారు,
శ్రీమతి బక్కా సులోచనమ్మ గారు, నెల్లూరు.
26.3.96 మంగళ శ్రీ మాగుంట పట్టాభిరామిరెడ్డి గారు,
శ్రీమతి మాగుంట జయప్రదమ్మగారు,నెల్లూరు.
27.3.96 బుధవారం శ్రీ ఆల్లూరు ఆదినారాయణ రెడ్డిగారు,
శ్రీమతి ఆల్లూరు సులోచనమ్మ గారు, నెల్లూరు
28.3.96 గురువారం దేవస్థానము
29.3.96 శుక్రవారం దేవస్థానము

# కోట్ల టిక్కెట్‌కు కొడుకే అడ్డంకా?

లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్ర కాంగ్రెస్‌లో కలహాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. రాజకీయంగా అడ్డు తొలగించు కునేందుకు ఒక వర్గం వారు మరొక వర్గం పై దాడి చేయటం మొదలెట్టారు! మాజీ ముఖ్య మంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి, మాజీ మంత్రి శ్రీ సంతోష్ రెడ్డిలు ఇటీవల పరస్పరం ఆరోపణాస్త్రాలు సంధించటంతో కాంగ్రెస్ రాజకీయాలు రచ్చకెక్కాయి. శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి మూలంగానే కాంగ్రెస్ పార్టీ రెండు మార్లు అధికారాన్ని కోల్పోయిందని, అటువంటి వారిని వెంటనే రాజకీయాల నుంచి రిటైర్ చేయించక పోతే కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టమని సంతోష్ రెడ్డి బహిరంగంగా ధ్వజమెత్తారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన రెడ్డి కులస్తుల్ని కూడగట్టి కోట్ల వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వరాదంటూ ప్రధాన మంత్రికి ఒక వినతి పత్రం కూడా పంపారు. ఉన్నట్టుండి సంతోష్ రెడ్డి తన పై ఇలా వ్యవహరించటానికి కారణం ఏమై వుంటుందని కోట్ల వారు కూపీ లాగుతున్నారు. సంతోష్ రెడ్డికి తను ఏ విధంగా అడ్డుకాక పోయినా పని గట్టుకొని ఈ విధమైన ఆరోపణలు చేయటానికి కారణం ఏదో అదృశ్య హస్తం వుందన్నది కోట్ల వారి నమ్మకం. కోట్ల వర్గీయుల అనుమాన మంతా మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి పై వుంది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తన అడ్డు తొలగి పోతే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంత్రి ఛాన్సుకు లైన్ క్లియర్ అవుతుందని

> **పార్లమెంట్ టిక్కెట్ల వేటలో కాంగ్రెస్ నేతల కుమ్ము లాట మొదలైంది ఈ నాటకం పివియే నడిపిస్తున్నాడని అనుమానం**

జనార్దన రెడ్డి ఈ పథకాన్ని సంతోష్ రెడ్డి ద్వారా అమలు జరుపు తున్నాడని కోట్ల వారికి అనుమానమట. సంతోష్ రెడ్డి రాజకీయంగా జనార్దన రెడ్డికి దగ్గర వాడు కావటం వల్ల కూడా ఈ అనుమానం బలపడటానికి కారణమని అంటున్నారు. అయితే సంతోష్ రెడ్డిని కోట్ల వారి మీదకు ప్రయోగించ టానికి కారణం గతంలో సంతోష్‌కు తమకు మధ్య విభేదా లుండటమేనని కూడా కోట్ల అనుమానిస్తున్నారు. కోట్ల విజయ భాస్కర రెడ్డి ఇంటికి సమీపంలోనే సంతోష్ రెడ్డి కూడా ఇల్లు కట్టుకొన్నారు. కోట్ల వారు సి.ఎం.గా వుండగా ఆయన క్యాబినెట్‌లో సంతోష్ మంత్రిగా చేరారు. అప్పట్లో ముఖ్య మంత్రి మీద ప్రేమ కొద్దీ సంతోష్ తన కొత్త ఇంటిని చూపించేందుకు కోట్ల వారిని తీసుకు వెళ్లారు. తన ఇంటికన్నా పెద్ద ఇల్లు కట్టినందుకు అభినంది ద్దామనుకున్న సంతోష్‌కు కోట్ల వారి నుండి చీవాట్లు దక్కాయి. ఇంత పెద్ద ఇల్లు కట్టడానికి నీకు డబ్బెక్కడిది? బాగా సంపాదిస్తున్నావా? అని నిలదీసే సరికి సంతోష్ రెడ్డి నిశ్చేష్టు డయ్యాడు. ఆ తర్వాత కొన్ని రోజులకు సంతోష్ రెడ్డి మంత్రి పదవి కాస్తా ఊడి పోయింది. అప్పటి నుంచి సంతోష్ రెడ్డికి కోట్ల వారి పట్ల గుర్రు వుండింది.

ఇక సంతోష్ రెడ్డి వెనుక రోశయ్య అదృశ్య హస్తం ఏదైనా వుందా? అని కూడా కోట్ల వారు ఆరా తీస్తున్నారు. ఆ మధ్య ఒక సభలో సంతోష్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు రోశయ్యను అభినందనలతో, ప్రశంసలతో ముంచెత్తాడు. రోశయ్య పట్ల సంతోష్ ప్రత్యేకంగా చూపిస్తున్న అభిమానం వెనుక తన పట్ల కుట్ర వుందేమో ఆరా తీయమని కోట్ల వారు తన వర్గీయుల్ని పురమాయించారట. ఇలా వుండగా కోట్ల వారిపై ఈ విధమైన ఆరోపణలు చేయించిన కుట్రలో కోట్ల వారి తనయుడు సూర్యప్రకాష్ రెడ్డి అదృశ్య హస్తముందని ఇప్పుడు తాజా ప్రచారం జరుగు తోంది. ఇంటిగుట్టు విషయమై కోట్ల వారితో ఆయన కుమారుడు సూర్య ప్రకాష్ తగాదా పడ్డారట. కొడుకు చేస్తున్న పని మంచిది కాదని తండ్రి హోదాలో కోట్ల వారు మందలించడం

కొరవ 8 పేజీలో



కృష్ణాపట్నం రేవు నిర్మాణానికి శంకుస్థాపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రక్కన మంత్రి రమేషరెడ్డి, నాక్కో ఎంపి నన్నపనేని వెంకయ్య చౌదరి.




మా తండ్రి

## చేకూరు చిననారపనాయుడు గారు

వెలగపాడు కమ్మపాళెం - కలిగిరి మండలం

9.3.96 తేది శనివారం స్వర్గస్తులైనారు. వారికి దైవ సన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు 21.3.96 తేది గురువారం కలిగిరి మండలం వెలగపాడు కమ్మపాళెంలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియ గోరుతాము.

కొండపనాయుడు - బాబూరావు - గాంధీ - పద్మ కుమారి

## ఉత్తరక్రియలు

భార్య: సుబ్బమ్మ
సోదరుడు: పెదనారపనాయుడు
అల్లుడు: సోంపల్లి కృష్ణమూర్తి

కోడళ్లు
సరోజనమ్మ, శారద, కుసుమ కుమారి

బావమరుదులు
సోంపల్లి శ్రీహరినాయుడు,
సోంపల్లి చిన రాఘవయ్య

మనుమళ్లు
సత్యనారాయణ - శ్రీజయంతి
వినీల్ - మనేష్ బాబు

మనుమరాండ్రు
కవిత - హరిబాబు
లక్ష్మి - శేఖర్
సునీల్ - పద్మానాయుడు
విజిత - కృష్ణ, సరిత - విజయభాస్కర్

ముని మనుమళ్లు
రాహుల్, ప్రణయ్


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore